

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 11 అక్టోబరు 2025 పేజీలు 8


## రోగులకు మెరుగైన వైద్యం

- అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- చెంచు, గిరిజన ప్రాంతాల గర్భిణీ స్త్రీల సేవలపై ఆరా



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం ఆసుపత్రి పనితీరు, సిబ్బంది హాజరు, వైద్య సేవల నాణ్యత, మందుల సరఫరా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు వసతులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ వైద్యులతో క్షుణ్ణంగా ఆరా తీశారు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యసేవలు అందుతున్న తీరుపై, చికిత్స విధానం, ఔషధాల అందజేత, ల్యాబ్ టెస్టుల నిర్వహణ, వైద్యుల ప్రవర్తన వంటి అంశాలపై రోగుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు వైద్యులకు సూచనలు చేశారు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు అత్యంత నమ్మకమైన వైద్య సేవల కేంద్రాలుగా ఉండాలని పేర్కొన్నారు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్యం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న చికిత్స, శుభ్రతా పరిస్థితులు, అత్యవసర విభాగంలో ఉన్న సిబ్బంది అందుబాటు, పరికరాల వినియోగం, మందుల నిల్వలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన స్వయంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, విధులకు గైర్హాజరైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయాలు ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉండాలి. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి సకాలంలో సేవలు అందించేలా చూడాలి. చిన్న చిన్న లోపాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పరిసర ప్రాంతాలకు చెందిన మండలాల నుండి చెంచు, గిరిజన పెంటల నుండి ఆసుపత్రి ప్రసవాలపై వచ్చే గర్భిణీ మహిళలు, శిశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటిస్తున్న విధానాలపై కలెక్టర్ వైద్యులతో ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, శిశు సంరక్షణలో పాటించాల్సిన ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఆసుపత్రి పరిసరాలలో శుభ్రతను పరిశీలించిన కలెక్టర్, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ వంటి అంశాలను కూడా ఆరా తీశారు. రోగులందరికీ శు భ్రమైన వాతావరణంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ పలు విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చివరగా ఆసుపత్రి నిర్వహణపై సూచనలు చేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట తహసిల్దార్, వైద్యులు డాక్టర్ మహేష్ ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఓట్ చోరీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

- ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** దేశంలో ఓట్‌చోరీతో కేంద్ర పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారనీ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్నిక రెడ్డి అన్నారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలో ఓట్‌చోరీ పైసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఓట్ చోరీ కి వ్యతిరేకంగా ఎమ్మెల్యే సంతకం చేసి,సంతకాల సేకరణ కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు చోరీ చేయడమంటే దేశ పౌరుల హక్కులను దొంగలిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. ఓటు చోరీ చేస్తూ రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తున్నదని, మహారాష్ట్ర,కర్ణాటకలలో ఓటుచోరీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా నిరూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకొని కొన్ని రాష్ట్రాల్లో ఓట్లును అక్రమంగా తొలగిస్తున్నారన్నారు.ఉద్దేశ్య పూర్వకంగా ఓట్ల తొలగింపును కొందరు ప్రవేట్ వ్యక్తులు చేస్తున్నట్టు బహిర్గతం కావడం ఆందోళన కల్గిస్తున్న విషయామన్నారు. ఓటు చోరీ పై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఉద్యమానికి దేశ ప్రజలందరూ మద్దతూ తెలపాలని కోరారు. అందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వోట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రతి గ్రామం మరియు

మిగతా 2లో

## కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు వారిలో నైపుణ్యాలు పెంపొందేల ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. ఎర్రవల్లిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకొని ప్రతిభ చాటేలా కృషి చేయాలని సూచించారు. దసరా సెలవులు ముగిసినప్పటికీ విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని హాజరుశాతం పెరగాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కంప్యూటర్లు మంజూరైనప్పటికీ తరగతులు నిర్వహించకపోవడం ఏమిటి అని కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలతను అడిగారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీలలో విద్యార్థినిలకు కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సెక్టోరియల్ అధికారి హంపయ్యను ఆదేశించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు చక్కగా బోధన అందజేస్తే మంచి ఫలితాలు వస్తాయని డీఈవో విజయలక్ష్మికి సూచించారు. అనంతరం స్టోర్ రూమ్ లో సరుకులను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. కేజీబీవీ పరిసరాల్లో పలు సమస్యలను అక్కడి ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యాలయం చుట్టూ పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పటాలములో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ తవ్విన కాలువలకు బొక్కలు పెట్టిన గత ప్రభుత్వం

- రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ - శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేరుశనగ విత్తనాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రైతులకు పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు అందించవలసిన రాయితీ పనిముట్లను, విత్తనాలను, ఎరువులను, రాయితీపై స్పిన్క్లర్లను, .డ్రిప్ పైపులను, యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు. సన్నాసులు నేడు బాకీ కార్డులు పట్టుకుని తిరగడం హాస్యాస్పదం అని విమర్శించారు. పెబ్బేరు పట్టణంలో సంతదోచుకునేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులు, గుమ్మడం గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఉన్న మూడు ఎకరాలను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించిన నాయకులు నేటికీ ప్రజలకు బాకీ పడి ఉన్నారని ఆ బాకీలు తీర్చి ప్రజల్లో బాకీ కార్డు ప్రదర్శిస్తే సంతోషిస్తామని ఆయనఅన్నారు. పాలమూరు బిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవిలో ఉన్నంతకాలం పాలమూరు అభివృద్ధికి పాటుబడతానని అందుకు కావలసిన నిధులను ప్రతి ఏటా 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారూ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ తోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీలాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు వనపర్తి నియోజకవర్గానికి మొత్తం 2500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఇందులో మొదటి విడుదల 890 క్వింటాలను నేడు అధికారులు అన్నదాతలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికలు ఏ సందర్భంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీని అఖండ విజయం సాధిస్తుందని దగాకో ర్ ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్. శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్. ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి , విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు మండల సింగిల్‌విండో చైర్మన్. కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్ , పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, వెంకటస్వామి, నాయకులు రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్ యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం రామ్ రెడ్డి, రంజిత్ కుమార్ శ్రీరంగాపురం నాయకులు శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఓట్ చోరీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

(మొదటిపేజీ తరువాయి)

వార్డులలో ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్, సుధాకర్,సరాఫ్ నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు కౌన్సిలర్లు మహేష్,శారద, సోషల్ మీడియా కన్వీనర్ సంధ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌ను కలిసిన సురగొని. నిర్మల నిరంజన్ గౌడ్



**కొల్లాపూర్, సూర్య :** జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్మల నిరంజన్ గౌడ్ ను కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి కోరిక మేరకు నిర్మల నిరంజన్ గౌడ్ అంగీకరించారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల నిరంజన్ గౌడ్ కలిశారు. తనపై నమ్మకంతో కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని అందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి మరియు మాజీ మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**మల్దకల్ సూర్య న్యూస్,:** గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు తమ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అర్ఫద్దీన్ ఆధ్వర్యంలో గ్రామ అధికారుల సమక్షంలో మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామంలో గ్రామ పరిసరాలు పరిశుభ్రత మరియు అంటువ్యాధులు తగు జాగ్రత్తలు పై గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువతకు అందరికీ తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు కేశవులు,హజ్రత్, స్వామి,భూపతి తమ ఆటపాట మాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.

## మానవపాడు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు ఎంపీడీవోకు జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సిరాజ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ అమరవాయి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ ను వృద్ధులు మానవపాడు మండల కేంద్రానికి వచ్చి తీసుకోవడానికి ఇబ్బంది అవుతున్నందువలన అమరవాయి గ్రామంలోనే వృద్ధులకు నెల వారి పింఛన్ ఇచ్చేటట్టు చూడాలని ఎంపీడీవో కు వినతిపత్రం అందించడం జరిగినది.

## యోగపోటీలకు క్రీడాకారుల ఎంపిక

**పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం సూర్య న్యూస్:** సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ యోగా టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ యోగ స్త్రీ మరియు పురుషుల టీం లను ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు .ఎంపికలకు అతిథిగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు ,హాజరయ్యారు.పియూ వీసీ ప్రొ శ్రీనివాస్ మాట్లాడుతూ,క్రీడల్లో నైపుణ్యం పట్టుదలతో విజయం సాధించి పాలమూరు యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు .ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24 నుండి 28 వరకు జరుపు పోటీలలో పాల్గొంటారు .స్త్రీల జట్టు సవ్యసా యూనివర్సిటీ బెంగళూరులో పాల్గొంటారు .పురుషుల జట్టు వెల్ యూనివర్సిటీ చెన్నైలో జరుగు ఆల్ ఇండియా పోటీల్లో పాల్గొంటారు .బాలికల విభాగంలో సంగీత, పూజ, అంకిత, లక్ష్మి, సురేఖ మరియు అన్నపూర్ణ , పురుషుల విభాగంలో శ్రీనివాస్ ఉదయ్ కుమార్, నరేష్, శివశంకర్, సాయి చరణ్, మరియు సచిన్ లు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో పాలమూరు ఉమ్మడి జిల్లా యోగ అసోసియేషన్ సెక్రెటరీ ఆర్ బాలరాజయ్య ,సెలెక్టర్స్ గా రజిని ,చంద్రకళ ,గురు ప్రసాద్ లు ఉన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పార్చర్ల గ్రామ పంచాయితీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చింతరేవుల శివారులో 587 సర్వే నెంబర్ లో జి శ్రీనాథ్ నాయుడు తండ్రి వెంకటేష్ కు పశువుల పాక కొత్త పనులకు ఎంపీడీవో మంజుల భూమి పూజ చేసి ప్రారంభించారు. ఇట్టి పనులను అదనపు కలెక్టర్ నర్సింగారావు తనిఖీ చేసి రైతుకు పశువుల పాక గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చి పశువుల పాకను ఏ విధంగా ఉపయోగించుకోవాలి పాల ఉత్పత్తి పెంచుకోవాలి అని రైతుకు తెలపడం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పండ్ల తోటల( మోసంబి ) పెంపకం ను పరిశీలించి తోట ఎదుగుదల ఏ విధంగా ఉంది చెట్లకు దృఢంగా ఆరోగ్యంగా పెరిగి మంచి పంటనిచ్చే విధంగా పెంచుకోవాలి. రైతులకు మంచి అవగాహన కలిగించాలని రైతులకు ఒక రోజు మీటింగ్ ఏర్పాటు చేసి హార్టికల్చర్ ఆఫీసర్ తో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కూలీలకు ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏపీ డి శ్రీనివాసులు, ఎంపీఓ ఏ.ఎస్ ఖాన్, ఏపీఓ శరత్ బాబు, పంచాయితీ కార్యదర్శి ఎం డి మస్తాన్, టెక్నికల్ అసిస్టెంట్ అలీమ్ పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## గోల్ఫ్‌లో జెరూషా జాయన్‌కు వరుసగా రెండో స్వర్ణం

### - క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదగా గోల్డ్ మెడల్

### - అభినందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**నర్వ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన ఎం. జెరూషా జాయన్ గోల్ఫ్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (%ట+హజె=జు×ర%) పరిధిలోని నార్సింగి సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో 9 వ తరగతి చదువుతున్న జెరూషా, 2025 అక్టోబర్ 7 మరియు 8 తేదీల్లో విశాఖపట్నంలోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన 2025లో బీ గర్ల్స్ కేటగిరీలో స్వర్ణ పతకం గెలుచుకుంది. గత సంవత్సరం (2024 అక్టోబర్ 22 మరియు 23)న కూడా ఇదే ఛాంపియన్‌షిప్‌లో, 8 వ తరగతిలో చదువుతున్నప్పుడు, జెరూషా అదే బీ గర్ల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. వరుసగా రెండు సంవత్సరాలు గోల్డ్ మెడల్ సాధించడం ద్వారా ఆమె తన ప్రతిభను మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా క్రీడలు మరియు యువజన శాఖల మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అలాగే తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ చైర్మన్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జెరూషా జాయన్‌ను అభినందించారు. వరుసగా రెండు సంవత్సరాలు గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణమని, ఆమె ప్రతిభ ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని వారు ప్రశంసించారు.

## ఊట్నూర్‌లో ఘనంగా ఉల్లాస్ నవభారత సాక్షరత కార్యక్రమం



**ఊట్నూర్ సూర్య న్యూస్:** ఉల్లాస్%-%నవభారత సాక్షరత కార్యక్రమం మండల స్థాయి అక్షరాస్యత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఊట్నూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఘనంగా జరిగింది. 15 ఏళ్ల పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు నేర్పించేందుకు భారత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ %-% అందరికీ జీవితకాల అభ్యాసం యొక్క అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ నిర్వహించారు. మండల విద్యాధికారి కె. మాధవి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి అక్షరాస్యుడిగా మారి జీవితంలో ముందుకు సాగాలన్నదే ఉల్లాస్ లక్ష్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ప్రతినిధులు రాములు, వెంకట్రాములు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎపిఎం వనిత కుమారి, వివోఎలు, సిఆర్‌పిలు కె. భీమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ నాటకం : బీజేపీ తీవ్ర విమర్శలు



**ఊట్నూర్ సూర్య న్యూస్ :** బీసీల రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందని బీజేపీ నేతలు విమర్శించారు. ఊట్నూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పత్రికా సమావేశంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్ మాట్లాడారు. బీజేపీపై అబద్ధపు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ పేరుతో సృష్టిస్తున్న డ్రామాలకు ప్రజలు ఇక మోసపోవరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని భాస్కర్ విమర్శించారు. ప్రజలకు న్యాయం చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఇప్పుడు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేస్తోందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షులు రమేష్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, ఆశప్ప, వెంకటరాములు, బీజేవైఎం నాయకులు రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోయిల్ కొండా సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన కోయిల్ కొండ లో ఉన్న వివేకానంద విద్యాలయంలో చదువుకున్న 2008-2009 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులకు విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులు బి .కృష్ణయ్య, మొగులయ్య, నరసింహులు గౌడ్ లను ఘనంగా శాలువలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థులు శ్రీశైలం, నర్సింలు ,శ్రీనివాస్ , తుకా రామ్ ,సమీనా, స్వాతి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కుటిలనీతి బయట పడింది

### - అఖిల భారత యాదవ సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బీసీల 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ కుటిల నీతి బయట పడిందని అఖిల భారత యాదవ సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు.బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జిఓ9నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు.నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా ప్రకటించాలని దిందని అన్నారు.అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతంబిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.అంతేకాకుండా కులగణన వివరాలు కోర్టులో ప్రవేశ పెట్టకపోవడం మోసమేనని అన్నారు.ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జిఓను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుంద న్నారు. సిఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మోసాలతో పదవిని కాపాడుకుంటు న్నారు అని విమర్శిం చారు.బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ది లేదని అన్నారు.బిజెపి 42 శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు.కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి,బి ఆర్ ఎస్ ల పై నెడుతున్నారు అని మండిపడ్డారు. హామీలు విస్మరించి బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు.ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను గుర్తించి బుద్ది చెప్పాలని కోరారు.

## ఈనెల 16న ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్‌రోడ్డులో గల శోభ ఆప్టికల్‌లో ఈనెల 16న గురువారం ఉదయం 9 గంటలకు ఉచితకంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**కోడేరు, సూర్యన్యూస్:** మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు సహకారంతో అర్హులైన పలువురు లబ్ధిదారులకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చలపతిరావు, దూరెడ్డి సురేందర్ రెడ్డి, పొడేండ్ల సురేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు, పెద్ద బాలపీరు, తిరుపతయ్య, ధర్మయ్య, బండారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల సంఘుల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



**కొత్తకోట రూరల్ సూర్య న్యూస్:** కొత్తకోట పట్టణం బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలుకు తెలంగాణ రాష్ట్రహైకోర్టు స్టే విధియడంతో బీసీ కుల సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బీసీ లు కన్నెర చేశారు. అందులో భాగంగానే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం మానవహారాలు బంద్ లో విద్య సంస్థలు వ్యాపార సముదాయలు ప్రజల సహకారం తో బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయడం జరిగింది. ఇప్పటికైనా బీసీల ఆగ్రహానికి గురికాకుండా ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలకు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి అమలు అయ్యేందుకు కృషి చేయాలని రాజకీయంగా బీసీలతో చదరంగం అడవద్దని ఇప్పటికే రాజ్యాధికారం విషయంలో బీసీలు అత్యధికంగా నష్టపోవడం జరిగింది .ఇకపై బీసీల యొక్క హక్కుల కోసం విరోచిత పోరాటాలు చేస్తామని భవిష్యత్తులో బీసీ రాజ్యాధికార లక్ష్యంతో ముందుకు సాగుతామని ప్రభుత్వంతో రాజకీయ పార్టీలతో తాడోపేడో తెల్చుకుంటామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమం లో బీమన్న నాయుడు బీసీ సంక్షేమ సంఘము జిల్లా నాయకులు బాలరాజు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు, కొత్త గంగాధర్ ముదిరాజ్, హెూటల్ కురుమూర్తి,విజయ్, శివ శంకర్ ,రామకృష్ణ, తిరుపతయ్య యాదవ్, తిరుపతయ్య ముదిరాజ్, ప్రకాష్ నాయుడు, నాగరాజు నాయుడు ,జ్ఞానేశ్వర్ ,రాము, శివ, విద్యార్థులు  పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్వరలో సీసీఐ కేంద్రం ప్రారంభం

### - మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డ స్వామి

**ఉండవెల్లి సూర్య న్యూస్ :** భారత కాటన్ సమస్త ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు అల్లంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్  దొడ్డ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని వారు తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని పంటలు దిగుబడులు తగ్గి భారీ వర్షాల ప్రభావం వల్ల నష్టాల్లో రైతుల ఉన్నట్లు తెలిపారు. దీపావళి పండగ సమీపములోనే పత్తి కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర 8150 రూపాయలు చొప్పున నాణ్యత ప్రమాణాన్ని బట్టి రైతు నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నట్టు వాడు తెలిపారు. అయితే బయట వ్యాపారాలకు అమ్ముకొని నష్టాలు పాలు కావద్దని వారు పేర్కొన్నారు.

# పత్తి చేలకు వెళ్తున్న 30 మంది విద్యార్థుల విముక్తి

### - జిల్లా పోలీస్ అధికారులచే వాహనాల తనిఖీ




**లింగాల, సూర్య న్యూస్:** పత్తి చేలకు వెళ్తున్న 30 మంది విద్యార్థుల పని నుండి విముక్తి కల్పించినట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామ శివారులో లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో జిల్లా ఏఎస్టియు,సిసిఎస్, సిఐ శంకర్, షీటీం ఎస్సై రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాల, కళాశాలలో ఉండాలన్నారు. బడి బయట పిల్లలను పనులు చేయమని ప్రోత్సహించడం, చేయించుకోవడం నేరమని అన్నారు. బడి ఈడు పిల్లలు, విద్యార్థులు పత్తి చేలకు పనులకై వెళ్లరాదని సూచించారు. పిల్లలచే పనులు చేయించుకొని వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేయొద్దని సూచించారు. విద్యార్థుల ను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఏడు వాహనాలలో విద్యార్థులను పత్తి చేలకు తరలిస్తుండగా వాటిని తనిఖీలు నిర్వహించి అందులో వెళ్తున్న 30 మంది విద్యార్థులను విముక్తి కల్పించారు. పిల్లలను లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదేవిదంగా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఇకనుంచి వాహనాలలో పిల్లలను తరలిస్తే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్టియు, సిసిఎస్,సీఐ శంకర్, స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్, షీటీం ఎస్సై రజిత, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్. కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ సహదేవ్, వెంకటేష్, శివశంకర్, ఖుద్దుస్, మాల్య నాయక్, బాలరాజు. కనకయ్య. లీలాబాయ్, ఇన్చార్జి హెచ్ఎం కొండయ్య, బాలల హక్కుల పరిరక్షణ రిసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అండర్ 17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్

### -విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలిజిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లాస్థాయి అండర్ 17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ జిల్లాలోని 13 మండలాల క్రీడాకారులు దాదాపు 700 మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రతాపరెడ్డి మండల విద్యాధికారిరవీంద్ర బాబు, ఎస్జిఎఫ్ కార్యదర్శి, తోట శ్రీనివాసులు పాల్గొన్నారు. విద్యార్థులతో వందనం స్వీకరించడం జరిగింది ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు చదువులో కూడా రాణించాలని సూచించారు అదేవిధంగా క్రీడల్లో పాల్గొంటే శారీరకంగా బలంగా ఉండడమే కాకుండా మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు విజేతల వివరాలు బాలికల విభాగంలో ఫస్ట్ ప్రైజ్ ఎర్రవల్లి మండలం రెండో ప్రైజ్ గట్టు మండలం బాలుర విభాగంలో ఫస్ట్ ప్రైజ్ ఐజ మండలం సెకండ్ ప్రైజ్ మల్దకల్ మండలం ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులు సోమవారం రోజు జోనల్ టోర్నమెంట్లో పాల్గొనవలసి ఉంటుంది ఆ టోర్నమెంట్ జడ్చర్ల లోని బాధపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల జరుగుతుంది. కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, పిఈటిలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి

### - బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సబ్ ప్లాన్ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులతో నిలిచిపోయిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ నేపథ్యంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, బీసీ సంఘాల అధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ  పార్టీల నేతలు, బీసీ నాయకులు హాజరై మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ ప్రభుత్వంమాట నిలబెట్టుకోవాలని, అవసరం అయితే డిల్లీ కి అఖిలపక్షం తీసుకెళ్లి తమిళనాడు గత గత ముఖ్యమంత్రి జయలలిత తెచ్చిన ప్రకారం రిజర్వేషన్లు సాధించి నైన్త్ షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేశారు, ఈడబ్ల్యూఎస్ పేరు మీద అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు రిజర్వేషన్ల శాతం 50కి మించి పోలేదా అని ప్రశ్నించారు, ఈడబ్ల్యుసి రిజర్వేషన్ అమలు చేసినప్పుడు ఏ ఒక్క బీసీ అయినా అడ్డుకున్నాడా అని ప్రశ్నించారు, బీసీ రిజర్వేషన్లకు అడ్డు పడుతున్న అగ్రవర్ణాలకు ఖబర్దార్ అని హెచ్చరించారు, రాబోయే రోజుల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాజేందర్, గోపాల్, దుర్గాప్రసాద్, సదానందం గౌడ్, విజయ్ గౌడ్, జంగయ్య, గంగాధర్ చారి, బాబి దేవ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్, నరసింహ, సురేష్, శ్రీనివాసులు, సురేందర్, రమేష్ బాబు, లింగం, వివేకానంద, రుక్కులు గౌడ్, శ్రీధర్, అమరేందర్, తదితరులు ఉన్నారు.

# నాణ్యతలేని మాంసాన్ని విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** అచ్చంపేట పట్టణంలో మాంసం విక్రయం చేసే మార్కెట్లో విక్రయదారులు చనిపోయిన గొర్లను మేకలను మార్కెట్లోకి తెచ్చి మోసం చేస్తూ అమ్ముతున్న విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కి నాణ్యతలేని మాంసాన్ని చనిపోయిన గొర్లు మేకలను అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వ్రాతపూర్వకంగా రాసి ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో విచ్చలవిడిగా చనిపోయిన గొర్లను మేకలను, గొర్ల మేకల పాలు తాగే పిల్లల మాంసాన్ని అమ్ముతూ ప్రజలకు మోసం చేస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా మార్కెట్లో అమ్మే విక్రయదారుల మార్పు రావడంలేదని అలాంటి వారిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నాణ్యతలేని మాంసం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శంకర్ నాయక్ రాములు సయ్యద్ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన



**చిన్నచింతకుంట సూర్యన్యూస్** మండల పరిధిలో వడ్డెమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాకు పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులు ఓటర్లు అభ్యర్థులు పోలింగ్ ప్రొసీడింగ్ అధికారులు రిటర్నింగ్ అధికారి ఎలక్షన్ కమిషనర్ గా విధులను నిర్వహించి ఎన్నికల విధానాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పి మురళీకృష్ణ విద్యార్థులు నిర్వహించిన మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకొని భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా మారాలని సూచించారు ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గంగయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## తలుపునూరు గ్రామంలో పోటాపోటీగా చైతన్య యువజన సంఘం ఎన్నికలు

### - సర్పంచి ఎన్నికలను తలపించే పోటీ



**రేవల్లి సూర్య న్యూస్:** తలుపునూరు గ్రామంలో గల చైతన్య యువజన సంఘం ఎన్నికలు శుక్రవారం పోటాపోటీగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తెప్ప భాస్కర్ ప్రత్యర్థి పై 17 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. గ్రామ పరిధిలో స్థానిక ఎన్నికలను తలపించే ఈ ఎన్నిక ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. ఈ యువజన సంఘం ఎన్నిక గురించి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా చర్చించుకోవడం విశేషం. 35 సంవత్సరాల క్రితం గ్రామంలో చైతన్య యువజన సంఘం ఏర్పాటు చేశారు.ఈ ఎన్నిక పోటీలలో నిలబడే వారికి పరోక్షంగా పలు పార్టీల నాయకులు కూడా సహకారం అందించడం మా అభ్యర్థి గెలవాలని ప్రయత్నిస్తూ గ్రామ పెద్దలు కూడా ఆరాటపడి ప్రోత్సాహకాలను అందజేస్తారని గ్రామస్తులు తెలిపారు. చైతన్య యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన యువకుడు గ్రామ బస్టాండ్ దగ్గర గాంధీజీ విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరణ చేస్తారని, అందుకే పోటీ ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. పోటీలో అధ్యక్షుడు గా గెలిచిన భాస్కర్, ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రఫీక్ లను సంఘ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం ప్రాణాంతకం

### - డా.శ్రావణ్ కుమార్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పొగాకు ఉత్పత్తుల వాడకం ప్రాణాంతకంగా మారుతుందని మండల వైద్యాధికారి డా.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పొగాకు ఉత్పత్తులను ప్రజలు వాడటం వలన క్యాన్సర్,గుండె జబ్బులు, స్ట్రోక్, శ్వాసకోశ వ్యాధులు,ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని.పొగాకులో ఉండే నికోటిన్ వ్యక్తులను అత్యంత వ్యసనపరులుగా మారుస్తుందని,అందుకే ప్రజలు ఏ రూపంలోనైనా పొగాకును వాడరాదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రాములు, బాలమ్మ, శ్రీనివాస్, రాఘవేందర్, భవాని సింగ్, శరభలింగం, శ్రీనివాస్, సువార్త, లక్ష్మీదేవమ్మ, రమాదేవి, శకుంతల, కవిత, వాహబ్, ఆశా కార్యకర్తలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

- **జిల్లాస్థాయి అధికారులకు వివిధ శాఖల పి.ఐ.ఓ.లు, ఏ.పి.ఐ.ఓ.లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం**
- **అవగాహన ఉంటే చాలు**
- **ఆర్.టి.ఐ చట్టం ద్వారా దరఖాస్తు దారునికి నిర్ణీత సమయంలో సమాచారం అందించాలి**
- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు, పౌర సమాచార అధికారులు,సహాయ పౌర సమాచార అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని... అధికా రులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. సమాచార హక్కు చట్టం రావటానికి ఎంతో పోరాటం జరిగిందని,రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత సామాజిక వేత్త సందీప్ పాండే,మాజీ ఐ. ఏ.ఎస్ అధికారిణి అరుణా రాయ్ లాంటి వారు ఎందరో కృషి చేశారని అన్నారు ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు ఆర్.టి.ఐకి సంబందించిన దరఖాస్తు లని నిర్ణీత వ్యవధిలో సమాచారం అందించాలని,అదే విధంగా అప్పీల్ దరఖాస్తులు కూడా సమాచారం అందించాలని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ శాఖలకు పంపించిన ఆర్‌టి.ఐ దరఖాస్తులు కొన్ని శాఖలలో పెండింగ్‌లో నున్నట్లు, సమాచారం వెంటనే దరఖాస్తు దారునికి అందించి కలెక్టర్ కార్యాలయం లు కాపీ పంపించాలని అన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే... ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు

# బిసిలపై అన్ని పార్టీల కుట్ర

- **బిసి రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9.షెడ్యూల్లో చేర్చేంతవరకు పోరాడుదాం**
- **బీసీఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బిసిల పై అన్ని పార్టీలు కుట్ర చేశాయని కేంద్రప్రభుత్వం 9 షెడ్యూల్‌లో చేర్చే వరకు ఐక్యంగా ఉద్యమించాలని ఒక ప్రకటనలో బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయలు పేర్కొన్నారు.హైకోర్టు 42 శాతం రిజర్వేషన్ల వ్యతిరేకంగా ఆరు వారాల పాటు స్టే ఇవ్వడం అంటే తెలంగాణలో ఉన్న బీసీల మనోభావాలను వాళ్ల యొక్క ఆర్థిక సామాజిక రాజకీయ ప్రయోజనాలను అన్నింటిని కూడా దెబ్బ తీయడం కుట్రలో భాగమేనని అన్నారు.ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తోటి అటు రాష్ట్రపతి ఇటు గవర్నర్ కు ప్రతిపాదనలు పంపి మరి ఎన్నికలలో పోవాలని చెప్పి 42. శాతం.రిజర్వేషన్లు జీవో విడుదల చేసిందన్నారు. ఈ జీవో కు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి అనేవాళ్లు హైకోర్టుకు పోవడం తోటి మెజార్టీ ప్రజల ప్రయోజనాలకు వారి యొక్క ఆలోచనలకు. న్యాయ దేవత కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు మెజార్టీ ప్రజలకు వ్యతిరేకంగా స్టేఇవ్వడం.గ్రామీణ ప్రాంతాలలో బీసీలకు ఉన్నత వర్గాలకు మధ్య అంతర్గత యుద్ధానికి దారి చూపే విధంగా ఉందనీ అన్నారు. మరి ఇది తెలంగాణ సమాజానికి మంచిది కాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం వెతకాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే తమిళనాడు గాని 69 శాతం రిజర్వేషన్లు విషయంలో 9వ షెడ్యూల్ పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారానే సాధ్యమైందని అన్నారు. ఆ విషయాలను బీసీ సంఘాలుగా చెప్పినం ఇవన్నీ పెడచెవిన పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తెచ్చి న్యాయం చేస్తామని అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసి మోసం చేసిందనీ అన్నారు. ముఖ్యమంత్రికి చిత్త శుద్ధి అనేది ఉంటే. రాష్ట్రంలో ఉన్నఅన్ని బీసీ సంఘాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి వచ్చే విధంగా ఆలోచన చేయాలనీ కానీ సి ఎం. కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగతం గా నిర్ణయం తీసుకొని వారు చేసిన తప్పులను ప్రజల మీద రుద్దడం సరి కాదని అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వడం అనేది ప్రత్యేక జీవో తీసుకురావడం అనేది తీసుకొచ్చిన తర్వాత కోర్టులు కొట్టేయడం చాలా బాధాకరం అన్నారు. 9వ షెడ్యూల్ పెడితేనే రక్షణ ఉంటుంది. రాజ్యాంగ రక్షణ లేనిది ఏది సాధ్యం కాదు అన్నారు.గతంలో బీహార్‌గాని. మహారాష్ట్రలో ఇదే పరిస్థితి జరిగిందన్నారు. బీసీలకు శాశ్వత పరిష్కారం కావాలి ఈ రాజ్యాంగంలో రక్షణ చట్టం బీసీలకు రావాలి.ఇది పార్లమెంట్లో బిల్లు పొందిన తర్వాతనే న్యాయం జరుగుతుందన్నారు. మాకంటే తక్కువగా ఉన్న వాళ్లకు ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు. 56 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఒక చట్టం తేవడం వల్ల నష్టం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

# అబద్ధాలు మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్

- **కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోక తప్పదు**
- **హైడ్రా లింక్ తో జూబ్లీ హిల్స్ పోటీకి ఎం ఐ ఎం దూరం**
- **ఎవరితో కలవాల్సిన అవసరం బిజెపికి లేదు**
- **బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అబద్ధాలు,మోసాలకు కేర్ ఆఫ్ కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ కాంగ్రెస్ పై విరుచుకు పడ్డారు.శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, మీడియా ఇంఛార్జి కిరణ్ దగే,జే ఏ సీ వెంకటయ్య తో కలిసి మాట్లాడుతు ప్రజలను మోసం చేయడం అబద్ధాలు చెప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం అని అన్నారు.ఇప్పుడు కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు.బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జిఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు.నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా ప్రకటించాలదిందని అన్నారు.అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జిఓను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు.సి ఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మీసాలతో పదవిని కాపాడుకుంటున్నారు అని విమర్శించారు.బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. బిజెపి 42శాతం రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు. కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి,బి ఆర్ ఎస్‌ల పై నెడుతున్నారు అని మండిపడ్డారు.కానీ బిజెపికి ఎవరితో కలవాల్సిన అవసరం లేదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ కలిసి బిసిలను మోసం చేశాయని అన్నారు. అంతే కాకుండా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం పోటీ చేయక పోవడంలో రెండు పార్టీల మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ప్రజలు గుర్తుస్తున్నారు అని అన్నారు. ఎంఐఎం హైడ్రా భయంతో పోటీ చేయడం లేదని విమర్శించారు.కానీ హామీలు విధ్మరించి బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయాలను గుర్తించి బుద్ధి చెప్పాలని కోరారు

## వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారుల క్షేత్రస్థాయి పర్యటన



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల పరిధిలో గురువారం కురిసిన భారీ వర్షానికి,వరదల వల్ల పంటలకు, రోడ్ల, ప్రైవేటు ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి.ఈ నష్టాన్ని అంచనా వేసేందుకు శుక్రవారం మండల అధికారుల బృందం పలు గ్రామాలలో పర్యటించింది.మండల ఎంపీడీవో జయరాం నాయక్,తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిం చి నష్టాన్ని అంచనా వేశారు.మొదట రుద్రారం చేరుకుని అక్కడ దెబ్బతిన్న అంతర్గత రోడ్డును,ఇండ్లను పరిశీలించి,చెన్నారెడ్డిపల్లిలో వరదకు దెబ్బతిన్న పంచాయతీ రోడ్డు,పంట పొలాలను పరిశీలించి,దెబ్బతిన్న రోడ్డులో వెళ్లడానికి మార్గం లేదు అనే"నిషేధిత ట్రాఫిక్ సంకేతాలు"ఏర్పాటు చేశారు.యన్మన్ గండ్లలో వరదకు కొట్టుకపోయిన రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ..జరిగిన నష్టంపై ప్రభుత్వానికి, జిల్లా సంబంధిత అధికారులకు నివేదిక సమర్పిస్తామని వారు తెలిపారు.

## కెఎల్ఐ పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆర్డీవోకు వినతి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం కెఎల్ఐ రైతు జేఏసీ అధ్యక్షులు బండేల రామచంద్రారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎంపీ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎల్ఐ ప్రారంభించి 21 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పనులు పూర్తి కాలేదని ఆయన ఆర్డీవోకు వివరించారు, ఇప్పటికైనా చొరవ తీసుకొని ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు, రైతులతో అవగాహన సమావేశం నిర్వహించి పనులు పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవోను కోరారు. వినతి ఇచ్చిన వారిలో బాలస్వామి తదితరులు ఉన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రక్షణ కల్పించాలి: కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సవారన్న



**మల్దకల్ సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గావాయ్ కి రక్షణ కల్పించాలని కెవిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏల్కూర్ సవరన్న అన్నారు. శుక్రవారం కెవిపిఎస్ మలకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగుని శిక్షించాలని కోరుతూ బస్టాండ్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఎల్కూర్ సవరన్న మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానంలో ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా సనాతన మతోన్మాదం తలకెక్కిన న్యాయవాది రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై బూటి విసిరి దాడి చేయడానికి ప్రయత్నించడం ఆందోళనకర ఘటన అని అన్నారు. దాడి చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని లేనియెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆటో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా కూలిన ఇల్లు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గురువారం కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో అంతర్గత ప్రధాన రోడ్డుకు అడ్డంగా ఒక ఇల్లు కూలిపోవడంతో,గ్రామ ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.గ్రామంలోని ప్రజలందరూ ప్రధానంగా ఈ రోడ్డును ఉపయోగిస్తున్నామని, అధికారులు తక్షణమే స్పందించి, కూలిన ఇంటి శిథిలాలను తొలగించాలని స్థానిక ప్రజలంటున్నారు. కాగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పనను వివరణ కోరగా,శనివారం తొలగిస్తామని ఆమె అన్నారు.

## ఆకట్టుకున్న ఎస్‌వీఎస్ నర్సింగ్ విద్యార్థుల మూకి ప్రదర్శన






**పాలమూరు సూర్యన్యూస్:** ప్రపంచమానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్వీఎస్ ఆసుపత్రి ఆవరణలో మానసిక ఆరోగ్య సమస్యలు, వైద్య సేవలు, పరిష్కార మార్గాలపట్ల నర్సింగ్ విద్యార్థులు మూకి పద్ధతిలో కళ్లకు కట్టినట్టు వివరిస్తూ ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది. మానసిక వైద్య విభాగం అధిపతి ప్రొఫెసర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ హరిప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వెంకట్ రాహుల్, భార్గవ్ స్వరాజ్, వినీల్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. మానసిక సమస్యలను కౌన్సిలింగ్ వైద్య చికిత్సల ద్వారా నయం చేసే అవకాశం ఉందని, ప్రజలకు మానసిక సమస్యల పట్లఅవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## దామర్‌గిద్ద ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ మండల స్థాయి కార్యక్రమం



**దామరగిద్ద సూర్య న్యూస్ :** (అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్లాంగ్ లెర్నింగ్ ఫర్ అల్ ఇన్ సొసైటీ ) (లివయోజన విద్య)పై మండల్ స్థాయి శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం అయింది. ఆర్పీఎస్ కనకప్ప, బాలరాజ్ శిక్షణ పై అవగాహనా కలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు, ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి వారు అవగాహనతో చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం వంటి కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అలాగే ప్రాథమిక అక్షరాస్యత,ప్రాథమిక విద్య,వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్యవంటి అంశాలు ఇందులో పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో 8వ తరగతి, ఆపైన చదువుతున్న విద్యార్థులు, పట్టభద్రులు, విశ్రాంత ఉద్యోగులు, తదితర విద్యావంతులు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా సామాజిక చైతన్య కేంద్రాలలో బోధిస్తారన్నారు. స్వచ్ఛంద బోధకులు, అభ్యాసకులకు అనుకూలమైన సమయంలో బోధిస్తారన్నారు. గ్రామంలో ఉన్న విద్యావంతులు స్వచ్ఛందంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎం సురేష్ ఏపీఎం అంజిలయ్య, సీసీలు, విఓఏలు, వివిధ పాఠశాలల ఎచ్ఎంలు, సీఆర్పీలు రాములు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు : టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో టౌన్లో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ఆకస్మితంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం ఎస్పి ఆదేశాల మేరకు టౌన్ లో కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకుని వారికి అవగాహన కల్పించి ఆర్టీవో కు అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలి

### - తహసిల్దార్ల సమీక్షలో కలెక్టర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో ప్రభుత్వ భూముల సమగ్ర వివరాలను సేకరించి భూ భారతిపోర్టల్‌లో నమోదు చేసి వాటిని నిషేధిత జాబితాలోకి చేర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలసి అన్ని మండలాల తహసిల్దార్ల తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా అసైన్డ్ భూము లు,ఎండోమెంట్స్, వక్ఫ్ బోర్డులు లేదా ఇతర మత సంస్థలకు కేటాయించిన భూములు, సీలింగ్, భూదాన్ భూముల వివరాలను సేకరిం చి వాటిని భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి నిషేధిత జాబితాలోకి చేర్చాలని తెలిపారు. మండలాల వారీగా ఆయా భూముల వివరాలను తహశీల్దార్ల ను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ తప్పనిసరి జిల్లాలో ఈ ఖరీఫ్ వానాకాలం సీజన్ లో వరి ధాన్యం దిగుబడి పెరిగిందని, ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల పై తహసీల్దార్ల పర్యవేక్షణ ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. గత సీజన్‌లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండల స్థాయిలో ఏవో, ఏఈఓ, హార్వెస్టర్ లతో తహసిల్దార్లు సమావేశం నిర్వహించి వరి కొనుగోళ్ల ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగించేలా చూడాలన్నారు. వరి ధ్యానంతో పాటు ఈ సారి పత్తి కొనుగోళ్ల విషయంలో ను ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీలులేదని, కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, పౌరసరఫరాల శాఖ అధికారులు సైదులు, బాల్ రాజ్, అన్ని మండలాల తహ సిల్దారులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శనివారం
11 అక్టోబరు 2025

## అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి 1,01,016/- విరాళం అందజేసిన ఎద్దుల రవీంధర్ రెడ్డి



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణ స్థిరనివాసులు కీ.శే ఎద్దుల గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఎద్దుల సత్యమ్మ కుమారులు శ్రీమతి %డ% శ్రీ ఎద్దుల రాజేశ్వరీ రవికుమార్ రెడ్డిఏరవి రెడ్డి ( శ్రీ సాయి హైవే కేఫ్ ) దంపతులు 1,01,016/- ( ఒక లక్ష ఒక వేయి పదహారు రూపాయలు ) విరాళం ప్రకటించి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , బలిజ లింగేశ్వర్ , సత్యం సాగర్ , విశ్వనాథం గంగాధర్ , ఆకుల శ్రీనివాసులు, మద్దిగట్ల బాలకృష్ణారెడ్డి , ఎల్ల రెడ్డి, భాస్కర్ సాగర్, రాజవర్ధన్ రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్ , వేముల సుధాకర్ రెడ్డి , భీమ కిషోర్ కు అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి తరపున వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు .

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించండి

### - జిల్లా ఏఎస్టియు,సిఐ శంకర్, లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్



**లింగాల,సూర్య న్యూస్:** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా ఏఎస్టియు, సిఐ శంకర్, లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్ ప్రజలకు సూచించారు. శుక్రవారం లింగాల మండల పరిధి లోని మగ్దూంపూర్ గ్రామంలో ప్రజలతో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని ఎంతోమంది బ్యాంకు అకౌంట్లో నుండి డబ్బులు పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్న సంఘటనలు చాలా జరుగుతున్నాయని కాబట్టి ప్రజల అప్రమత్తంగా ఉండి మోసానికి గురికావద్దని కోరుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు గుర్తు తెలియని కాల్స్ కు స్పందించ వద్దన్నారు. ఓటిపిలు అడిగినా చెప్పరాదని,వివిధ రకాల గిఫ్టులు వచ్చాయని డబ్బులు ఫోన్ పే చేయండి అని అడిగినట్లయితే స్పందించరాదన్నారు. అదేవిధంగా మొబైల్ కు వివిధ రకాల లింకులు పంపించి వాటిని ఓపెన్ చేసిన వెంటనే అకౌంట్ లోని డబ్బులు మాయం అయ్యే విధంగా చేస్తున్నారని గుర్తు చేశారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయరాదని ప్రజలకు సూచించారు. మోసపూరిత వాట్సప్ కాల్స్ వచ్చినచో వాటిని లిఫ్ట్ చేయవద్దని జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో పరిచయం చేసుకోవద్దని, ఫేస్ బుక్ ప్రొఫైల్ లాక్ చేసి ఉంచాలన్నారు. వివిధ గిఫ్టులు వచ్చాయని ఈమెయిల్ మెసేజ్ లకు స్పందించరాదని ఆశ పడితే మోసపోతారు జాగ్రత్తన్నారు. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్టియు, సిసిఎస్,సీఐ శంకర్, స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్,షీ టీం ఎస్సై రజిత, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్. కానిస్టేబుల్ శివశంకర్, ఖుద్దుస్, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యలపై అవగాహన అవసరం

### -మానసిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ అశోక్ రెడ్డి




**పాలమూరు సూర్య న్యూస్:** మానసిక సమస్యల పట్ల అవగాహన అవసరమని ఎస్వీఎస్ హాస్పిటల్ మానసిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ అశోక్ రెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య ఆధ్వర్యంలో వందఏండ్లుగా ప్రతీయేట అక్టోబర్ 4 నుండి 10 వరకు వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఏడాది కొత్త నినాదంతో కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ ఏడాది విపత్తులు అంశంపై ఎస్ వీ ఎస్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అధ్యాపకులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. తుఫాన్లు, వరదలు, భూకంపాలు, యుద్ధాలు, ప్రమాదాలు వంటి విపత్తు సమయంలో మూడో వంతు జనాభా కుంగు బాటుతో వ్యాధులకు గురవుతారన్నారు. ఇలాంటి సమయంలో వ్యక్తులు,కుటుంబాలకు, ప్రజలకు మనోధైర్యం కల్పించి వైద్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర సేవలో మనో వైద్యం ముఖ్యమైందన్నారు. ఎస్వీఎస్ ఆసుపత్రిలో అన్ని రకాల మానసిక సమస్యలకు చికిత్సలు ఉన్నాయని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో మెడికల్ సూపరిండెంట్ హరి ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు వెంకట్ రాహుల్, భార్గవ్ స్వరాజ్, వినీల్, నర్సింగ్ విభాగం అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలపై కుట్రలను సహించం

### - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి
### - ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు అలాగే 42 శాతం రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించడాన్నీ నిరసిస్తూ బీసీ సమాజ్ మరియు బీసీ కుల సంఘాలు,ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు, మేధావుల ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేకుండా ముందుకు వెళ్లి ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు మరియు బీసీ రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించే వరకు తీసుకువచ్చిందని అన్నారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప చట్టబద్ధత ఉండదని మొదటి నుంచి చెప్తూ ఉన్నామని కాని ఆ విషయంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేసేందుకే ప్రయత్నం చేశాయని శ్రీనివాస్ సాగర్ అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీల అధినాయకత్వం మొత్తం అగ్రవర్ణ చేతిలో ఉంది కాబట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్ బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకునేందుకే చూస్తున్నారు తప్ప చట్టసభల్లో బీసీ లకు తగు ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికపరంగా ముందుకు తీసుకు వెళ్దామనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించినట్లుగా 42 శాతం రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నేను పక్షంలో బీసీలందరూ ఐక్యమత్యంతో మన ఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి రేపు జనరల్ స్థానాలలో కూడా బీసీలు నిలబెట్టి బీసీల సత్తా చాటుతామని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్ ,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డీకే నాయి, రజక సంఘం పాలమూరు అధ్యక్షుడు దుర్గేష్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, సెక్రటరీ మల్లేపల్లి నరసింహులు, బీసీ సమాజ్ బూత్పూర్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శివన్న, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి ముదిరాజ్, బీసీ కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు పిల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గొల్ల ఆంజనేయులు, బాలరాజు, సుధాకర్, చంద్రమౌళి, వీరప్ప, భాస్కర్,నాగప్ప,ఆంజనేయులు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

### - సీనియర్ సివిల్ జడ్జి ఇందిర




**పాలమూరు సూర్య న్యూస్:** పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక బ్రహ్మ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఏర్పాటుచేసిన, ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో ఏ మానవుడు మానసికంగా ఆరోగ్యంగా లేరని ప్రతి ఒక్కరూ ఏదో రోజు ఏదో సమయంలో మానసిక ఆరోగ్యంతో బాధపడుతూ ఉంటారని తెలిపారు. పిల్లలను ఆరోగ్యంగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అందరికీ యు, డి,ఐ,డి కార్డులు,ఇతర అవసరాలు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శశికాంత్, డాక్టర్ అనిలరాజ్, సైకాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ కమ్లి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, కృష్ణ, పాలమూరు యూనివర్సిటీ ఎం.ఎస్. డబ్ల్యూ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మాధురి, సీనియర్ సిటిజన్ ఫోరం కార్యదర్శి బాలయ్య, నాగభూషణం , బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజి చంద్రశేఖర్, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేసి, పౌచులను బహుమతిగా ప్రధానం చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కీలకపాత్ర వహించాలి

### - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ



**మహబూబ్‌నగర్‌పియు సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ 1 యూనిట్5 మరియు 8 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరము ను శుక్రవారం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా కె ప్రవీణ క్యాంపు జరుగు స్థలాన్ని సందర్శించి ప్రోగ్రాం అధికారులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రవీణ మాట్లాడుతూ ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని, నిలువ నీరు ఉండకుండా చూడాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు సామాజిక బాధ్యత ఎక్కువగా ఉండాలని తెలిపారు. విద్యార్థి దశలో నేర్చుకున్న అంశాలను రేపు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ శివకుమార్ సింగ్ ,డాక్టర్ జ్ఞానేశ్వర్ ,లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భూమయ్య ,అధ్యాపకులు డాక్టర్ సిద్ధ రామ గౌడ్ ,ల్యాబ్ అసిస్టెంట్స్ రఘు ,సత్యం అనిత ,వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు రోబోటిక్స్‌శిక్షణ

### - జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో కార్యక్రమం నిర్వహణ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోబోట్స్ తయారీ, ప్రోగ్రామింగ్, మరియు సమస్య పరిష్కరణ నైపుణ్యాలను అభ్యసించారు. శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులు రోబోట్స్ నిర్మాణం, సెన్సార్లు, మరియు మోటార్ల వినియోగం గురించి ప్రాయోగికంగా నేర్చుకున్నారు. ప్రాక్టికల్ సెషన్లలో తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ, రోబోట్స్ తయారీలో ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ ( ఎస్టిఈఎం) రంగాలపై ఆసక్తి పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలకు మార్గాన్ని సుగమం చేస్తుంది అని నిర్వాహకులు తెలిపారు.

## జిల్లేల ఆదిత్య రెడ్డి జన్మదిన వేడుకలు



**గోపాలపేట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో ఏఐసీసీ నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జిల్లేల ఆదిత్యరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కేకుకట్ చేయించి విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జర్మన్ సెక్రెటరీ జిల్లేల ప్రవీణ్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జయ్య లోకేష్ రెడ్డి పర్వతాలు బాలేశ్వరయ్య కృష్ణయ్య కావలి అంజి తదితరులున్నారు

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల పరిధిలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన రైతు చాకలి కిష్టన్నకు చెందిన పాడి గేదె మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. పాడిరైతు చాకలి కిష్టన్న ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరారు.

## వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ.డి. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ.డీ.జానకి శుక్రవారం సందర్శించి వార్షిక తనిఖీల్లో భాగంగా వివిధ విభాగాల పనితీరును సమీక్షించార. సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ట్రాఫిక్ వ్యవస్థను మరింత క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, దొంగతనాలు జరగకుండా చూడాలని,నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో నిజాయితీ, బాధ్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, మహబూబ్‌నగర్ రూరల్,హన్వాడ, నవపేట్, కోయిలకొండ, మహమ్మదాబాద్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐజ మండలంలో చెట్లు తొలగించే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ కోత

**ఐజ సూర్య న్యూస్ :** గద్వాల జిల్లా విద్యుత్ శాఖ వారి సూచనలో భాగంగా నిరంతరాయ మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా లో బాగంగా నేడు 33/11 కేవీ ఐజ ఐపీడిఎస్ సబ్ స్టేషన్ నుండి వెళ్ళు 11కేవీ టౌన్ 2 ఫీడర్ పై చెట్లు తగిలి విద్యుత్ అంతరాయం కలిగించే వాటిని తొలగించడం జరుగుతుంది. కావున 11కేవీ టౌన్ 2 ఫీడర్ పరిధిలోని భారతనగర్ , న్యూ బస్టాండ్, నరసింహ కాలనీ, మాధవ థియేటర్ మరియు టీచర్స్ కాలనీ ఏరియా లకు 11.10.2025 నాడు మధ్యానం 02 .00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు మరియు రైతు సంఘాలు విద్యుత్ శాఖ వారితో సహకరించగలరనీ అని అన్నారు.

## రైతు అవగాహన సదస్సు..



**కోస్గి సూర్య న్యూస్:** రైతు అవగాహన సదస్సును గుండుమల్ రైతు వేదికలో నిర్వహించినట్లు కోస్గి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.శుక్రవారం స్థానిక రైతు వేదికలో సమాచార హక్కు చట్టం (%=×ాాషి% - 2005) పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ హాజరై సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా సేవల్లో పారదర్శకత, బాధ్యతాయుతం ఎలా సాధ్యమవుతుందో వివరించారు. దరఖాస్తు విధానం, అప్పీల్ ప్రక్రియలు, సమయ పరిమితులు వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా ప్రస్తుత ఋతుపరమైన పరిస్థితులు, పురుగులు మరియు తెగుళ్ల నియంత్రణ, కాటన్ కప్పాస్ యాప్, పత్తి కొనుగోలు, పంట నామోదు వంటి అంశాలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏఎం ఓ గుండుమల్ రమేష్,ఏఈ ఓ గుండుమాల్ హర్ష మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచిన మెన్నిపాడు రామకృష్ణకు సిటీ పాడు సహస్ర పాఠశాలలో ఘన సన్మానం



**ఐజ సూర్య న్యూస్:** సామాజిక సేవలో భాగంగా పేద ప్రజల కోసం నిరంతరం ముందడుగు వేస్తున్న మెన్నిపాడు రామకృష్ణని జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం, చిన్న తాండ్రపాడు సహస్ర విద్య నికేతన్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ మోహిని అధ్యక్షత వహించగా కరస్పాండెంట్ శివ నాగరాజు ప్రధానఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు సామాజిక సేవ ప్రాధాన్యతను వివరించిన వారు, మెన్నిపాడు రామకృష్ణ సేవా భావం యువతకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి చిన్న సహాయం కూడా పెద్ద మార్పును తెచ్చే శక్తి కలిగి ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన రాజేశ్వరిని సన్మానించిన రవి సాగర్ మిత్రబృందం



**కొత్తకోట రూరల్ సూర్య న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కి చెందిన రవి సాగర్ కూతురు రాజేశ్వరి ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో నిర్మల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. విషయం తెలుసుకున్న రవి సాగర్ మిత్ర బృందం రాజేశ్వరి కుటుంబ సభ్యులనుశాలతో సంబంధించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేశీపెంటన యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పి నరేంద్ర సాగర్, నాగేష్ సాగర్, కురుమూర్తి సాగర్, రాజు సాగర్,జి రవి ,ఎం మహేష్, యాదవ్ పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణా నది బ్రిడ్జిపై నుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి వద్ద కృష్ణా నది బ్రిడ్జిపై ఒక మహిళ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ జీడిమెట్లలోని సూరారం ప్రాంతానికి చెందిన జయశ్రీ బ్రిడ్జిపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సంఘటనను గమనించిన కొండపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు సాహసంగా నదిలోకి దూకి మహిళను కాపాడారు. పారిశుద్ధ్య వివరాల ప్రకారం, కుటుంబ కలహాలే ఈ ఆత్మహత్యాయత్నానికి కారణంగా భావిస్తున్నారు.

## పొగాకు ఉత్పత్తులతో ప్రాణాలకు ముప్పు - జిల్లా వైద్యాధికారి పద్మజ




**పాలమూరు సూర్య న్యూస్:** పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పద్మజ అన్నారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 3.0 అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామయ్య భౌలీ యూపిహెచ్‌సి అవగాహన కార్యక్రమం, ర్యాలీ, మానవహారంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పొగాకును ఏ రూపంలో తీసుకున్న ఆరోగ్యానికి హానికరం అన్నారు. పొగాకు వినియోగం వల్ల ఏటా 13 లక్షల 50 వేల మంది మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ కలిగించే పొగాకు ఉత్పత్తులవాడకాన్ని నియంత్రించెందుకు ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. ఆరోగ్యం కోసం పౌష్టిక కరమైన ఆహారం తీసుకోవాలని యోగ, నడక, వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. ఈ సందర్భంగా పొగాకు రహిత సమాజన్ని నిర్మించేందుకు తోడ్పడుతానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ శశికాంత్ రామయ్య భౌలీ వైద్యాధికారి గౌతమి కుమ్మరవాడి,పాత పాలమూరు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## హైదరాబాదులోని గ్రూప్ వన్ నియమకాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న దండోరా రాష్ట్ర వర్గం ప్రెసిడెంట్ మేడికొండ సామెల్



**ఐజ సూర్య న్యూస్ :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గ్రూప్ వన్ నియామకాల్లో జరిగిన అవకతవకలపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న దండోరా రాష్ట్ర వర్గం ప్రెసిడెంట్ ఐజ మండలం మేడికొండ సామెల్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను గురువారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ తరపున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని అన్నారు. అదే విధంగా కవిత మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను కొనసాగిస్తాం అని అన్నారు. అదే విధంగా మాదిగలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేను ముందుంటాను అని చెప్పడం జరిగింది అన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్యహత్య

**నవాబుపేట్ సూర్యన్యూస్:** జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన కమ్మరి ఆచారి(45)అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోర్ మెకానిక్ పనులు చేసుకునే కమ్మరి ఆచారికి మద్యం తాగే అలవాటు ఉంది.ఈనెల 4వ,తేదీన మద్యం సేవించి ఇంటికి రాగా,భార్య రాధమ్మ ప్రతిరోజు మద్యం తాగి వస్తున్నావని గొడవ పడింది.దీంతో క్షణికావేశానికి గురైన ఆచారి ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు,కుమారుడు పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మొగల్ మడ్క గ్రామంలో నూతన ఎస్‌బిఐ బ్యాంకు ప్రారంభం



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల పరిధిలోని మొగల్ మడ్కా గ్రామంలో నూతన ఎస్‌బిఐ బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న చుట్టు ప్రక్కల గ్రామ ప్రజల చిరకాల కోరిక బ్యాంకు ఏర్పాటుకు సహకరించిన వారందరికీ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు వినోద్ గ్రామ ప్రజల తరపున ఎం ఎల్ ఏ కు ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మదనాపురం ఒక చెట్టు వాగు వంతెనకు 6 కోట్లు మంజూరు



**మదనాపురం సూర్య:** మదనపురం మండలంలోని ఊక చెట్టు వాగుపై ఉన్న ప్రధాన రహదారి (కొత్తకోట - ఆత్మకూరు) పై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పెండింగ్ పనులకు, అప్రోచ్ వర్కుల నిమిత్తం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే జియంఆర్ , ఈ సందర్భంగా నేడు ఆర్ అండ్ బిచీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ చేతుల మీదుగా జీవోను అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా సోమవారం నుండి వంతెన నిర్మాణ పనులు మొదలు పెడుతున్నట్లుఎమ్మెల్యే తెలిపారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా శంకరయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పదవీకాలం ముగియడంతో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాలతో సహకార అధికారి శంకరాచార్య ను ఎన్నికల అధికారిగా నియమించారు. మహాజన సమావేశాన్ని కనీసం 21 రోజుల ముందస్తు నోటీసు ఈనెల 14న స్కిల్ డెవలప్మెంట్ సింగారం చౌరస్తాలో ఉదయం 11 గంటలకు నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశానికి 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక ఆఫీసు బేరర్లు అయిన చైర్మన్ వైస్ చైర్మన్ ట్రెజరర్ రాష్ట్ర కార్యవర్గ నాయకుల ఎన్నిక జరుగుతుందనీ తెలిపారు. రహస్య బ్యాలెట్ ద్వారా జరిగే ఎన్నికలకు ప్రతి సభ్యులు హాజరుకావాలని ఎన్నికల అధికారి శంకరాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com

శనివారం
11 అక్టోబరు 2025

## 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాల పంపిణీ

### - ఎన్ఎమ్ఈఓ పథకం కింద 50 మంది రైతులకు విత్తనాల లబ్ధి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని పెద్ద జట్రం గ్రామానికి చెందిన రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఏఈఓ స్వప్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, కురువ వెంకటేష్‌లు రైతులకు విత్తనాలను అందజేశారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎమ్ఈఓ) పథకం కింద మొత్తం 30 క్వింటాల వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు ఆధారంగా 50 మంది రైతులు ఈ విత్తనాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆఫీసర్ సిబ్బంది, రైతులు వీర రాఘవరెడ్డి, జైపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన సిఐ



**కృష్ణ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని 167 జాతీయ రహదారి సరిహద్దు చెక్ పోస్ట్ ను మక్తల్ సిఐ రామ్ లాల్ ఎస్సై నవీద్ తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందిని ఆయన పర్యవేక్షించి వాహనాల తనిఖీల విధానం, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు నిరంతరం చెక్పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉంటూ ప్రతి అనుమానాస్పద వాహనాలను తనిఖీ నిర్వహించి వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని పలు సూచనలు సలహాలు సూచించారు. వాహన పత్రాలు, అనుమతులు మరియు ప్రయాణికుల వివరాలను సక్రమంగా పరిశీలించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంతం కావడంతో అక్రమ రవాణా, అనధికారిక వస్తువుల కదలికను అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రామ్ లాల్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై నవీద్, పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సామాజిక ఆడిట్ సమన్వయ సమావేశం



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల కార్యాలయంలో సామాజిక ఆడిట్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన్లాల్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులపై ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పారదర్శకంగా సామాజిక ఆడిట్ నిర్వహించాలని సూచించారు. సామాజిక ఆడిట్ కార్యక్రమాల అమలు, పారదర్శకత, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, గ్రామస్థాయి పనుల పరిశీలన వంటి అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ప్రజా నిధుల వినియోగంలో బాధ్యతతో వ్యవహరించాలని, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఫీవో వెంకటేష్, ఏపీవో పర్వతాలు, ఈసీ, టిఏలు, ఎస్ఆర్పీలు, బిఆర్పీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి



**కృష్ణ సూర్యన్యూస్:** మేకలు కాస్తు ఓ మహిళ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని గుడేబల్లూర్ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన దండు శంకరమ్మ (43) గ్రామ శివారులో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మేకలు మేపుతున్న సమయంలో హఠాత్తుగా గుండె పోటుతో అక్కడికక్కడే వ్యవసాయ పొలంలో పడి మృతి చెందింది. మృతిరాలి కుమారుడు రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## రైతు ఆధారిత బీమా పథకాలు తప్పనిసరి చేయాలి : సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా

### - పంటల నష్టాలతో విలవిలలాడుతున్న రైతులు, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్** రైతు లేనిదే రాజ్యం లేదు, రైతే దేశానికి వెన్నెముక అని నినదించే నాయకులు, ప్రజా ప్రతినిధులు ఒక్కసారి గ్రామాలకు వెళ్లి రైతుల అసలు పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని మండలంలోని బిజ్వార్ గ్రామ సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం వర్షాల ఉధృతితో పత్తి, కంది, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే, ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని వాతావరణ మార్పులు వారిపై మోపుతున్న భారాన్ని తట్టుకోలేకపోతున్నారు. విత్తనాలు వేసినప్పటి నుంచి మార్కెట్‌లో పంట అమ్మే వరకు ఎలాంటి భరోసా లేకుండా జీవనం సాగిస్తున్నారు. సరైన సమయంలో వర్షాలు రాకపోతే పంట మొలకెత్తదు, మొలకెత్తినా వర్షాలు ఆగిపోతే వాడిపోతుంది. పూత, పిందె దశలో అధిక వర్షాలు పడితే పూత రాలిపోతుంది. చివరకు పంట చేతికి వచ్చినా మార్కెట్‌లో దళారుల దందా కారణంగా రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు, అని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింహా తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, గ్రామ యూనిట్ స్థాయిలో రైతు ఆధారిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తుపానులు, అతివృష్టి, అనావృష్టి వలన పంట నష్టపోతే రైతులకు అండగా నిలబడటం ప్రభుత్వ ధర్మం. లేకపోతే అప్పుల బాధలు తట్టుకోలేక రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉంది, అని హెచ్చరించారు.

## భరోసా కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహబూబ్‌నగర్ భరోసా సెంటర్ ఇన్‌చార్జ్ ఉమెన్ ఎస్సై ఎ.అరుణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. శుక్రవారం చిన్న చింతకుంట మండల పరిధిలో మొత్తం మూడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కేజీబీవీ (గర్ల్స్), సీసీ కుంట 150 మంది విద్యార్థులు జడ్‌పీహెచ్ఎస్, సీసీ కుంట 370 మంది విద్యార్థులు జడ్‌పీహెచ్ఎస్, బందర్‌వెల్లి %-% 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనిత, సపోర్ట్ పర్సన్ మౌనిక, రామా హెచ్‌జీ పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన అంశాలు వ్యక్తిగత భద్రత మరియు అవగాహన యొక్క ప్రాముఖ్యత సోషల్ మీడియాలోని లాభాలు, నష్టాలు ముఖ్య హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100 మరియు 1098 సైబర్ క్రైమ్ మరియు సైబర్ గ్రూమింగ్ ముప్పులు సేఫ్ టచ్ మరియు అన్‌సేఫ్ టచ్ పై అవగాహన యౌవన దశ ఆకర్షణను సముచితంగా అర్థం చేసుకోవడ పోక్సో చట్టంలోని ప్రధాన నిబంధనలు మరియు శిక్షలు ఇకపై విద్యార్థుల మానసిక అభివృద్ధి కోసం పిల్లిస్ క్రిస్టల్ కౌన్సిలింగ్ విజ్వాల్ టెక్నిక్ ద్వారా గోల్డెన్ సర్కిల్ సిలిండర్ ఫిగురే 8 హార్ట్ మైండ్ పై పోలే వంటి ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో స్వీయ రక్షణ, మానసిక సమతుల్యత, మరియు సైబర్ సురక్షతపై సానుకూల దృక్పథం ఏర్పడిందని భరోసా సెంటర్ ఇన్‌చార్జ్ అరుణ తెలిపారు

## క్యాతన్‌పల్లిలో ఎచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహవ కార్యక్రమం



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వై ఆర్ జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి విదార్థులకు ఎచ్ఐవి /ఎయిడ్స్ /టీబీ పైన అవగాహన సెమినార్ లు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క సంస్థ డీఆర్పీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎచ్ ఐ వి పట్ల అవగాహన కలిగి ఉండాలని ,ప్రతి ఒక్క వ్యక్తి వారియొక్క ఎచ్ ఐ వి స్థితి ని కచ్చితంగా తెలుసుకోవాలన్నారు.అలాగే ఈ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా రాదు? రాకుండా ఉండడానికి మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒకవేళ వ్యాధి సోకితే ఎం చెయ్యాలి, సోకిన వారి పట్ల మనం ఎలా ఉండాలి అనే విషయాలను క్లుప్తంగా విచారించారు. ఈ సంస్థ ద్వారా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎచ్ ఐ వి సోకే ప్రమాదం ఉన్న వారికి అవగాహన మరియు నివారణ చర్యలను కల్పించడం, సోకిన వారికి ఆర్ట్ ద్వారా మందులు అందించడం, మరియు వారికి క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ సూపర్ వైసార్ కృష్ణ ,హెడ్ మాస్టర్ సత్య నారాయణ ,ఉపాధ్యాయ బృందం, సిఎల్డబ్లుఎస్ అశోక్,బాల్ రాజ్,నర్సింహా, లు పాల్గొన్నారు.

## వాలిడేషన్ యాక్ట్ 2025 ను రద్దు చేయాలి : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్



**పాలమూరు సూర్య న్యూస్:** పెన్షనర్లను రెండుగా విభజించే ఆర్థిక బిల్లులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యాలిడేషన్ యాక్టు -2025 ను రద్దు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. టెన్షనర్లకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. రైల్వే ప్రయాణంలో గతంలో కల్పించిన రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం 2024 మార్చి 31 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ఏవి చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ -కుబేరులో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు వెంటనే పరిష్కరించాలని, ఈ.హెచ్.ఎస్ కార్డులతో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు రంగయ్య, కృష్ణయ్య, చిన్న సాహెబ్, ఆది లక్ష్మయ్య, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు కే రామదాసు,బి. నరసింహ, పీ.మృత్యుంజయ రాజు, ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి తాగునీటి పంపు హౌస్‌కు తాళం

### - 20 ఏండ్లు ఉన్నత అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేసిన ఫలితం శూన్యం

### - పురుగుల మందు డబ్బతో పంపు హౌస్ ముందు బైటాయించిన బాధితులు బుడ్డోమొల్ల పార్వతి



**కృష్ణ సూర్య న్యూస్ :** సత్యసాయి పంపు హౌస్ కు తాళం వేసి పురుగుల మందు డబ్బతో పంపు హౌస్ ముందు బటాయించిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూరు గ్రామ శివారులోని 167జాతీయ రహదారి పక్కన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితురాలు బుడ్డమోలా పార్వతి విలేకరులతో మాట్లాడుతూ తనకు తన భర్త వరసత్వంగా వచ్చిన సర్వే నెంబర్ 191, 20, గుంటల భూమి ఉన్నది, వాటిలో 25 ఏండ్లు క్రితం తన పొలములో 10 గుంటల భూమిలో సత్యసాయి తాగునిటీ పంపు హౌస్ నిర్మాణం చేయడానికి అనుమతి తీసుకున్ని పంపు హౌస్ నిర్మాణం సమయములో తన భర్త లింగప్పకు ఒక ఇల్లు, సత్యసాయి పంపు హౌస్ లో పర్మినెంట్ ఉద్యోగం, భూమికి నష్టం పరిహారం ఇస్తామని నేటికీ ఇవ్వకుండా జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, మిషన్ భగీరథ ఏస్ సీ, నారాయణ పేట మిషన్ భగీరథ ఏ ఈ చుట్టు ప్రదక్షిణాలు చేసిన ఫలితం దక్కలేదు. దింతో అధికారులు చుట్టూ తిరిగి తన భర్త అనారోగ్యం మృతి చెందాడు ఐని ఆమె ఆరోపించారు. అదేవిధంగా ఇటీవల గ్రామం శివారులో భరత్ మాల రోడ్డు మంజూరు కాగా సత్య సాయి తాగు నీరు పంపు హౌస్ లో 07 గుంటలు భూమి భారత్ మాలలో వెళ్ళింది దింతో అధికారులు 07గుంటల భూమి నష్టపరిహారం సత్యసాయి దక్కే విధంగా అధికారులు తమ ఆలోచన చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మా భూమిలో ఇరవై గుంటలు భూమి కొనలేదు, తీసుకోలేదు, నష్టపరిహారంతో పాటు బాధితురాలుకు ఒక ఇల్లు, ఉద్యోగం ఇస్తామని చెప్పి మా కొడుకు నెలకు ఏడువేలు జీతం ఇస్తున్నారు, దింతో పొలం భారత్ మాలలో నష్టం మాకు ఇవ్వాలి, ఇరవై సం, నుండి సత్యసాయి పంపు నిర్మాణం చేసి మాకు చిల్లి గవ్వ ఇవ్వకుండా, మీరు ఎలా భారత్ మాల నష్టం పరిహారం మీరు హక్కు దారులు అవుతారని ప్రశ్నించారు. 20 ఏండ్లలో ఎలాంటి భూమి క్రయ విక్రయలు జరగలేదు నేటికి ఆ పొలాన్నికి యాజమాన్య హక్కు దారులమన్ని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరు నెలల నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు మంత్రి వాకటి శ్రీహరితో పాటు కలవని అధికారులు లేరని, ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదని, అందర్నీ కలిసి కలిసి విసుగు చెందామని, అందుకే మా పొలంలో ఉన్న శ్రీ సత్యసాయి తాగునీటి పంప్ హౌస్‌కు తాళం వేసి పురుగుల మందు డబ్బాతో మాకు న్యాయం కోసం నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మాకు న్యాయం జరిగితే సరే లేదంటే ముగ్గురు పిల్లలతో సత్యసాయి పంపు హౌస్ ముందు పురుగుల మందు సేవించి ఇక్కడే చనిపోతామని హెచ్చరించారు.

## 108 అంబులెన్స్‌లో చెంచు మహిళా ప్రసవం



**లింగాల,సూర్య న్యూస్:** లింగాల మండలం ఎర్ర పెంట గ్రామానికి లింగమ్మకు శుక్రవారం పురిటి నొప్పులు రావడంతో 108కి సమాచారం అందించారు. బల్మూరు అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని లింగమ్మకు తీసుకొని లింగాల హాస్పిటల్ కి వస్తుండగా చెన్నంపల్లి గ్రామ సమీపంలో అధిక నొప్పులు రాగ వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం వారిని లింగాల ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు లింగాల ప్రభుత్వ వైద్యాధికారి భూపాల్ తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి సూర్య :** రేవల్లి మండల పరిధిలోని పాతతండా గ్రామానికి చెందిన నున్సావత్ బౌసింగ్ ( 35 )సం, గత నాలుగు సంవత్సరాలుగా తన భార్య చిట్టి, పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో కూలీగా పనిచేస్తూ జీవిస్తున్నారు.ఈ నెల 9వ,తేది సాయంత్రం బౌసింగ్ దంపతులు స్వంత గ్రామం పాతతండా వచ్చారు.కానీ మరుసటి రోజు అనగా 10 వ,తేది ఉదయం బౌసింగ్ తన ఇంట్లో ఉయ్యాల కొండికి చీరతో ఉరి వేసుకొని చనిపోయినట్టు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఇంటి తలుపు లోపల నుండి గడియ పెట్టి ఉంది. సంఘటన స్థలంలో నీలిరంగు డ్రమ్ము ఉంది. కుటుంబ కలహాలు నేపథ్యంలో బౌసింగ్ ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు అతని తల్లి తులసి పిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## పెండింగ్ బకాయిలు ఇవ్వాలని పెన్షనర్ల వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** రాష్ట్ర పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టిన అనంతరం సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కే రామదాసు మాట్లాడుతూ 2024 మార్చి 31 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించలేదనీ, ఈ కుబేరులో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు పరిష్కారం కాలేదని, ఉద్యోగ పెన్షనర్ల సంఘాల జేఏసీ కి ఇచ్చిన హామీ అమలు కాలేదని, ఈ హెచ్ ఎస్ కార్డులతో నగదు రహిత వైద్యం అందించే విషయంలో కూడా పురోగతి లేదని, వెంటనే సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహ కోశాధికారి పి. మృత్యుంజయరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కల్వర్టు మరమ్మత్తులకు రూ.10లక్షలు మంజూరు చేసిన కలెక్టర్

**నవాబుపేట్ సూర్య న్యూస్:** గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల అంతర్గత ప్రధాన రోడ్డు,కల్వర్టు బాగా దెబ్బతిని,గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.శుక్రవారం మండల ప్రభుత్వ అధికారులు పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి సమర్పించారు.కాగా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రోడ్డు,కల్వర్టు మరమ్మత్తులకు రూ.10లక్షలను మంజూరు చేసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ కురుమూర్తి స్వామి ఆలయం

**చిన్నచింతకుంట సూర్య న్యూస్** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో ఈనెల 22 నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం జరగనున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో స్వామివారి ప్రధాన ఆలయం క్యూ లైన్ మెట్లకు రంగులు వేసే పనులు దేవస్థానం ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలు 40 రోజుల పాటు జరగనుండడంతో జాతర బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు రానున్నరు కొన్ని రోజుల కిందట జిల్లా కేంద్రంలో కలెక్టర్ విజయేంద్ర బోయి ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖల అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది కురుమూర్తి స్వామి ఆలయంలో జూలై రేకుల షెడ్డు పనులను నిర్మిస్తున్నారు శ్రీ కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాలక మండలి సభ్యులు కమలాకర్ బ్రహ్మోత్సవాల పనులను ముందర ఉండి త్వర త్వరగా చేయిస్తున్నారు

## జిల్లాస్థాయి పద్య పఠనం పోటీల్లో కేజీబీవీ విద్యార్థినీల ప్రతిభ

### - డీఈవో చేతుల మీదుగా బహుమతులు స్వీకరణ



**లింగాల, సూర్య న్యూస్:** విద్యార్థుల్లో భాషా జ్ఞానాన్ని సాహిత్య పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి దోహదపడే విధంగా క్లాస్మేట్ క్లబ్ నిర్వహించిన జిల్లా స్థాయి పద్య పఠనం పోటీల్లో లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇద్దరు విద్యార్థినిలు ప్రావీణ్యం కనబడుచుతూ బంగారు పతకాలు సాధించినట్లు ఎస్ఓ శారద, తెలుగు పండితురాలు మాధవి తెలిపారు. గుర్రం జాషువా జన్మదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శు క్రవారం క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పద్య పఠన పోటీల్లో 152 పద్యములను శ్రోతల ముందు శ్రావ్యంగా పాడి ప్రథమ స్థానం నిలిచి సత్తా చాటిన పదవ తరగతి విద్యార్థిని డి జ్యోతి నగదు బహుమతి తో పాటు బంగారు పతకాన్ని సాధించింది. అదేవిధంగా 8వ తరగతి చదువుతున్న శిరీష 101 పద్యములను పాడి ద్వితీయ స్థానంలో నిలిచి నగదు బహుమతి తో పాటు మెడల్ ని సాధించింది. విజేతగా నిలిచిన ఇద్దరు విద్యార్థినీలు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ చేత బహుమతులు అందుకున్నారు. అదేవిధంగా తెలుగు భాష పండితురాలు మాధవిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలుగు భాష పండితురాలు మాధవి మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి,విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. అందరికీ ప్రేరణ కలిగిస్తూ ఇద్దరు విద్యార్థినీలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచడం స్ఫూర్తిదాయకమని ఎస్ఓ శారద అన్నారు.

## మున్సిపల్ ట్రాక్టర్‌లను ప్రారంబించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీలో కొత్త వాహనాల సేవలను ప్రారంభం వనపర్తి మున్సిపాలిటీ సేవలు కోసం దాదాపు కోటి రూపాయల వ్యయంతో కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు ఆటోలు డోజర్లను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన వనపర్తి మున్సిపాలిటీ నుంచి క్యాంపు కార్యాలయం వరకు కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నడుపుతూ తీసుకొచ్చారు ఎమ్మెల్యే ట్రాక్టర్ నడుపుతున్న దృశ్యాన్ని చూసిన పట్టణ ప్రజలు అబ్బుర పడిపోయారు రోడ్డు వెంట నిలబడి ఆశ్చర్యంగా చూశారు ఈ వాహనాల ప్రారంభ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణా శుభ్రత అవసరం రీత్యా కొనుగోలు చేసిన ఈ వాహనాల సేవలను పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా సమర్థవంతరంగా వినియోగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఒక్క వార్డ్ మెంబర్‌కు కూడా అవకాశం ఇవ్వదు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి సూర్య న్యూస్ :** బీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకించిన బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రగాల్సి వాత పెట్టాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఒక్క వార్డు సభ్యుడు కూడా గెలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా మనం కష్టపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రం నుంచి రాకేష్, తన్వీర్ యువకుల ఆధ్వర్యంలో దాదాపు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి అర్ ఎస్ పాలనలో యువకుల భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగా మారిందని ప్రతి నిరుద్యోగి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నాడని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు నేడు ఇందిరమ్మ రాజ్యంలో యువకులకు ఉద్యోగ కల్పన, నోటిఫికేషన్లు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక చర్యలు చేపట్టిన నివాళులు పేర్కొన్నారు కాంగ్రెస్ పథకాలు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు నచ్చితాము బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, టైలర్ రవి రియాజ్ ,రాఘవేందర్ , రామాంజనేయులు బుచ్చన్న, వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంక్షేమ హాస్టల్స్‌కు నిధులు వెంటనే విడుదల చేయాలి

### - ఎంఎస్ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కమలాకర్ మాదిగ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** శుక్రవారం పాలమూరు విశ్వ విద్యాలయంలో కమలాకర్ మాదిగ మాట్లాడుతూ ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం , ఇది సామాజిక న్యాయాన్ని అవమానించే చర్య అన్నారు. ప్రభుత్వం నిద్రలేచే సమయం వచ్చింది ౦ నిరుపేద విద్యార్థుల కోసం నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బెస్ట్ అవైలబుల్ స్కీం ఎక్కడ మూడు ఏళ్లుగా నిధులు ఎందుకు నిలిపేశారని ప్రభుత్వంపై మండిపడ్డారు.ఎస్సి,వారి,బిసి సంక్షేమ శాఖ హాస్టల్ గత ఆరు నెలల నుంచి సంవత్సర కాలం బిల్లులు రావడం లేదు. రాని కారణంగా హాస్టల్ వార్డెన్లపైన ఆర్థిక భారంగా మారుతు మానసిక క్షోభకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టలను బిల్లులను గ్రీన్ ఛానల్ లో పెడతామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే ఉంది, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి దళిత, బల బలహీన వర్గాల సంక్షేమ హాస్టల్ లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి అన్నారు. గత 3 సంవత్సరాలుగా నిరుపేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద వసతితో కూడిన నాణ్యమైన చదువును అందిస్తుంది. కానీ సర్కారు గత మూడేళ్లుగా పాఠశాలలు నడిపించే యాజమాన్యాలకు నిధులు కేటాయించకపోవడం వల్ల ఆర్థిక భారం వల్ల వారు విద్యార్థులను పాఠశాలలకు అనుమతించడం లేదు.దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయాలని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తు, లేనిపక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ ఏర్పాటు చేసి పోరాటానికి దిగుతామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా నాయకులు రాజశేఖర్, శీను, తిరుపతయ్య, నాగేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ



**జడ్చర్ల క్రీడలు సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి వాలీ బాల్ పోటీలు నిర్వహించారు.జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు 16 మండలాలు రెండు అర్బన్ మండలాలు పాల్గొన్నాయని జడ్పీ ఎచ్ ఎస్ బాయ్స్ పాఠశాల పిడి ఎం రాంకల్యాంజి శు క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.మొత్తం 18 బాలుర 18 బాలికల జట్లు పాల్గొని 490 కి పైగా క్రీడాకారులు హాజరు హాజరయ్యారని పిడి తెలిపారు. కార్యక్రమానికి సభా అధ్యక్షురాలుగా ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ హాజరయ్యారు.ఈ క్రీడలను విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ,బాదేపల్లి మండల విద్యాశాఖ అధికారులు మంజులాదేవి, మహబూబ్నగర్ జిల్లా ఎస్జీఎస్ సెక్రెటరీ డాక్టర్ ఆర్ శారదా భాయ్ పాల్గొని ప్రారంభించారు.ఈ క్రీడోత్సవాలను స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాం కళ్యాణ్ జి ,వడన్న ,ఆర్గనైజేషన్ సెక్రటరీల ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రీడోత్సవాలలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ పిడి పెట రాష్ట్ర అధ్యక్షులు దుమర్ల నిరంజన్ ,పేటా టిఎస్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ శతాబ్ది ఉత్సవ కమిటీ బాదేపల్లి పాఠశాల పూర్వపు విద్యార్థులు అధ్యక్షులు రవిశంకర్, కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు.బాలికల విభాగంలో ప్రథమ స్థానము మహబూబ్నగర్ మండలం మరియు ద్వితీయ స్థానం పొందిన కోయిలకొండ మండల జట్టు ,బాలురవి భాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు మహమ్మదాబాద్ మండలం,ద్వితీయ స్థానం పొందిన నవపేట్ మండల జట్టుల క్రీడాకారులకు బహుమతులను శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ కృష్ణ అందజేశారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలి

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరికి భక్తి భావం కలిగి ఉండాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయంలోనే మంచి వాతావరణం ప్రశాంతత దొరుకుతుందని ప్రతిఒక్కరూ రోజుకు కొంత సమయం కేటాయించాలన్నారు, దైవ మార్గం సన్మార్గమని దైవ మార్గంలో నడవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ జడ్పిటిసి నరసింహ, నాయకులు దారమోని గణేష్, సుశీల, వహీద్, శేఖర గౌడ్, శ్రీనివాసులు, రవి, జ్యోతయ్య, వెంకటయ్య, దేవయ్య, కృష్ణ, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** శుక్రవారం గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలానికి చెందిన వివిధ గ్రామాలకు సంబంధించిన 18 మంది లబ్ధిదారులకు రూ.4,05,000 (4 లక్షల 5 వేల రూపాయలు)ల సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు,మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, ఆలయంకమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, నాయకులు అశోక్‌రెడ్డి, లక్ష్మీకాంతారెడ్డి, పూడూరు శ్యామ్, కేశవరెడ్డి, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్ , కురుమన్న మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, కిట్టు, పూడూరు చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత మర్రి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు, మండల పరిధిలోని కార్వ%శీ%గ గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రజలకు అందజేశారు, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు, మహిళలకు రూ. 2500 ఒకచోట కూడా అమలు చేయలేదని, వికలాంగులకు 6000 పింఛన్ అందలేదని పథకాల అమలు తీరును వివరించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విమర్శించారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు, మాజీ ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ హనుమంతరావు, పార్టీ కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, నాయకులు కట్ట శేఖర్ రెడ్డి, దెంది రా%శీ% రెడ్డి, స్వామి, బంగారయ్య, మురళి, మాధవరెడ్డి, పెట్రోల్ రాములు, ఆర్, కృష్ణయ్య, సత్యనారాయణ, సుందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు, గ్రామ ప్రజలుగ్రామ ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**అచ్చంపేట అర్బన్ సూర్యన్యూస్:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ఆధునిక పరికరాలు శిక్షణ ల్యాబొరేటరీలు వర్క్‌షాప్ విభాగాలు, తరగతి గదులను పరిశీలించి వసతులపై ప్రిన్సిపల్ తో కలెక్టర్ ఆరా తీశారు విద్యార్థులతో మాట్లాడి పొందుతున్న శిక్షణ విధానం, ల్యాబ్ సదుపాయాలు, తరగతుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు మరింత కృషి చేసి నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి అవకాశాలు సాధించాలని సూచించారు మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని వివరించారు ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించడానికి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయుక్తంగా వుంటాయన్నారు తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థాయికి ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. ఏటీసీ కేంద్రాలు ఈ దిశలో కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ఏటీసీ కేంద్రాల్లో శిక్షణ అందిస్తోందని తెలిపారు. దీని ఫలితంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ గ్యారంటీ కల్పించబడుతోందని చెప్పారు. అంతేకాకుండా, ఈ శిక్షణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోనే కాకుండా ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు పొందే అవకాశాలను కూడా పెంచుతున్నాయని పేర్కొన్నారు అలాగే స్వయం ఉపాధికి కోర్సులు దోహదపడతాయని చెప్పారు. యువతీ యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను ఉన్నతస్థాయికి చేర్చుకోవాలని ఆకాంక్షించారు ప్రిన్సిపల్ లక్ష్మణా స్వామి, అమ్రాబాద్ తాహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు

# ప్రజలు అప్రమత్తతో ఉండాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల, సూర్యరూరల్:** వర్షాలు కారణంగా చెరువులు, వాగులు నిండి లో లెవెల్ కాజ్ వేల పై,రహదారులపై పొంగి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వైపు ప్రజలు వెళ్ల వద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం కిష్టారం గ్రామం నుండి అంబటాపూర్ వెళ్ళే దారిలో పోతిరెడ్డి చెరువు అలుగుపారి నీటి ప్రవాహంలో గురువారం దంపతులు గల్లంతైన ప్రాంతాన్ని కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. వర్షాల వలన జడ్చర్ల మండలం అంబటాపురం గ్రామంకు చెందిన తానేం బాలయ్య, రాములమ్మ దంపతులు కిష్టారం నుంచి అంబటాపూర్ కు నడిచి వెళ్తున్న క్రమంలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ప్రవహించే నీటి ప్రవాహంలో చిక్కుకుని గురువారం సాయంత్రం గల్లంతైనారు మార్గమధ్యలో ఉన్న పోతిరెడ్డి చెరువు మూడు సంవత్సరాల అనంతరం అలుగు పారింది. నీళ్లన్నీ కిష్టారం నుంచి అంబటాపూర్ కు వెళ్ళే రోడ్ పైకి వచ్చాయి అలుగు పారుతున్న నీళ్లలో నడిచి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఎస్.డి.ఆర్. ఎఫ్ 15 మంది సభ్యుల బృందం వారి కోసం గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టా యి. జిల్లా కలెక్టర్ కిష్టారం నుండి చెరువు ప్రవహించే ప్రాంతం వరకు సుమారు 5 కిలోమీటర్లు బైక్ పై పయనించి ఎస్.డి.ఆర్. ఎఫ్ జిల్లా అగ్నిమాపక అధికారి కిశోర్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు సహాయ చర్యలను పర్యవేక్షించారు. తానేం బాలయ్య, రాములమ్మ దంపతుల కుటుంబసభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించనున్నట్లు తెలిపారు. కిష్టారం నుండి అంబటాపూర్ వెళ్ళే మార్గమధ్యం లో మంజూరైన రోడ్డు పనులు చేపట్టి లో లెవెల్ కాజ్‌వే స్థానంలో హై లెవెల్ కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ డి.ఈని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, ఆర్.డి.ఓ నవీన్, తహశీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాలప్రతినిధి సూర్య న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారు లందరూ సకాలంలో నిర్మించుకునేలా సంబం ధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలిం చారు. గ్రామంలో మొత్తం 26 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ 8 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, మిగతా వాళ్లు కూడా నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణం ఆలస్యం అవుతుందని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఇటిక్యాల ఎంపీడీవో సయ్యద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శారద, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757